






కనువిందు..!

రంగురంగుల రెక్కలు.. రెపరెపలాడే శబ్దాలతో అందమైన పూలపై వాలి మకరందాన్ని పీలుస్తూ సీతాకోకచిలుకలు కనువిందు చేస్తున్నాయి. మద్దిపాడు మండలం మల్లవరంలోని గుండ్లకమ్మ డ్యాం వద్ద వివిధ రకాల సీతాకోకచిలుకలు గుంపులుగా విహరిస్తూ ప్రకృతి ప్రేమికులను మైమరిపిస్తున్నాయి.

- సాక్షి, ఒంగోలు








క్లుప్తంగా

రిటైరైన టీచర్లకు సత్కారం



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల

ఒంగోలు: రిటైరైన టీచర్లకు సత్కార సభను ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక రంగాభవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసిన వారిని అభినందించడం మన బాధ్యతని అన్నారు. ఉపాధ్యాయ ప్రధాన పత్రిక సంపాదకుడు ఎస్కే జిలానీ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ ఎల్లప్పుడూ ఉద్యమాలే కోరుకుంటుందని, సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని అన్నారు. సభాధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్ సాధించడంలో ఏపీటీఎఫ్ ప్రముఖ పాత్ర వహించిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఐ.విజయసారథి తదితరులు పాల్గొని రిటైరైన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

గిద్దలూరులో మోస్తరు వర్షం

గిద్దలూరు రూరల్: గిద్దలూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. నగర పంచాయతీ కార్యాలయంతోపాటుగా అంకాలమ్మబజారు, కోటగడ్డ బజారు జలమయమయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం నీరంతా లోతట్టు ప్రదేశాలల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగర పంచాయతీ ప్రధాన రహదారి నుంచి వచ్చిన వర్షపు నీరు కార్యాలయం ముందుభాగంలో నిలిచిపోయింది. అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

కంభం: స్థానిక మనస్ ఫంక్షన్ హాల్లో ఆదివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులు హిందీ భాష ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అర్ధవీడు ఎంఈఓ టి.అబ్దుల్ సత్తార్, బేస్తవారిపేట ఎంఈఓ బి.కాశయ్య, హెచ్‌టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.మహబూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షుడు సుబానీ, జిల్లా గౌరవాధ్యక్షుడు పిచ్చయ్య, మార్కాపురం డివిజన్ హెచ్‌టీయూ అధ్యక్షులు ఖాసింవలి, సభ్యులు టీవీ భాస్కర్, సనాఉల్లా, సునీల్, నాయుడు, బాలాజీ, జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

కంభం: స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పులి శ్రీనివాస ప్రసాద్ పలువురు దాతల సహకారంతో ఆదివారం విజయవాడలో వరద బాధితులకు 19 రకాల నిత్యావసర వస్తువుల కిట్లు అందజేశారు. విజయవాడలోని సితార సెంటర్, కండ్రిక, బుడమేరు ప్రాంతం, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్‌లో 125 వరద బాధిత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేసినట్లు వివరించారు. వరద బాధితుల సహాయ నిధికి 72 మంది దాతలు రూ.85249ను విరాళంగా అందజేసినట్లు ప్రకటించారు.

జిల్లా స్థాయి కబడ్డీకి గిద్దలూరు క్రీడాకారులు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాల ఆవరణలో ఈ నెల 19 నుంచి నిర్వహించిన స్కూల్ గేమ్స్ మండల స్థాయి ఆటల పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీలో సత్తా చాటారు. అండర్-14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు పోటీల కోఆర్డినేటర్ గుర్రం శోభన్‌బాబు తెలిపారు. అండర్ 17 ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు అట్టహాసంగా నిర్వహించి ముగించారు. ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి పాల్గొన్నారు.

గ్రానైట్ కార్మికులకు వేతనాలు పెంచాలి



జెండా ఆవిష్కరిస్తున్న కాలం సుబ్బారావు

చీమకుర్తి: గ్రానైట్ క్వారీల్లో పనిచేసే కార్మికులకు వేతనాలు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకుడు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. ఆదివారం చీమకుర్తిలో జరిగిన గ్రానైట్ కార్మికుల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలం మాట్లాడుతూ క్వారీల్లో ప్రమాదాలను నివారించేందుకు యాజమాన్యాలు నిబంధనలు పాటించాలన్నారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, పల్లాపల్లి ఆంజనేయులు, గ్రానైట్ కార్మికుల శాఖల కార్యదర్శులు, సభ్యులు లక్ష్మీనారాయణ, శ్రీను, శంకర్, ఓబులేసు, కనకరాజు, దేవరాజు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రతిభామూర్తులకు పురస్కారాలు



సహజ సాహితీ స్ఫూర్తి పురస్కారాలు అందుకున్న గ్రహీతలు

చీరాల అర్బన్: సాహితీ, సాంస్కృతిక రంగాల్లో నిరంతరం పునరంకితమవుతున్న ప్రతిభామూర్తులకు పురస్కారాలతో గౌరవించుకోవడం మన బాధ్యత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ సహజ సాహితీ ఆధ్వర్యంలో ఆదివారం చీరాల రోటరీ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభామూర్తులకు పురస్కారాలు అందించారు. కార్యక్రమానికి కోడూరి ఏకాంబరేశ్వరబాబు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బండారుపల్లి హేమంత్‌కుమార్, పోలుదాసు రామకృష్ణ, అంగలకుర్తి నాగవీరభద్రాచారి, చందలూరి బాలవెంకటేశ్వరరావు హాజరయ్యారు. పలు రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన రచయితలు, కళాకారులు బత్తుల బ్రహ్మారెడ్డి, నూనె అంకమ్మరావు, కోసూరి రత్నం, గాడేపల్లి దివాకర్ దత్తు, డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్, భాగి కృష్ణమూర్తి, ఆసోది అక్కిరెడ్డి, కొణతం వెంకటరమణారెడ్డి, వడలి రాధాకృష్ణలకు సహజ సాహితీ స్ఫూర్తి పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో వెన్నెలగంటి సీతారామాంజనేయశర్మ, ఆవుల దయాకర్‌రెడ్డి, కొసనం నాగమాంబ, జూటూరి సీతారామశాస్త్రి, మంత్రి కృష్ణమోహన్, పవని భానుచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మతల్లి ఉత్సవం



బారులు తీరిన కుంకుమ బండ్లు

కొనకనమిట్ల: మహాలయ పక్షాన్ని పురస్కరించుకుని మండలంలోని గొట్లగట్టు గ్రామంలో ఆదివారం పోలేరమ్మతల్లి ఉత్సవం నిర్వహించి పొంగళ్లు పెట్టారు. రజక సంఘం ఆధ్వర్యంలో కుంకుమ బండ్లు కట్టి, మొక్కులు చెల్లించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఉత్సవం సందర్భంగా కుంకుమ బండ్ల వద్ద యువకులు గులాంలు చల్లుకుంటూ సందడి చేశారు.



ఆలయం వద్ద భక్తుల మొక్కులు

ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం



జెండా ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మార్కాపురం రూరల్: ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం చేస్తుందని సీపీఎం కార్యవర్గ సభ్యులు డి.సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని పెద్దనాగులవరంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, దళితుల శ్మశానవాటిక సమస్య తీర్చాలని, రహదారులు నిర్మించడంతో పాటు చెంచు గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నాగులవరం బ్రిడ్జిపై వెంటనే పెద్ద చప్టా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పెండింగు బిల్లులు ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీ కార్యదర్శిగా ఓర్సు అడివయ్య, సహాయ కార్యదర్శిగా తురకా ఏడుకొండలును ఎన్నుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈశ్వర ప్రసాద్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న శర్మ కళాశాల పూర్వ విద్యార్థులు

ఒంగోలు సెంట్రల్: స్థానిక శర్మ కళాశాల ఎస్‌ఎం హాస్టల్ ఏర్పాటుకు కృషిచేసిన ఈశ్వర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా సీతారాంపురంలో గల ఆయన విగ్రహానికి శర్మ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. కేంద్రీయ విద్యాలయం విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ అల్లి ప్రసాద్, ప్రముఖ రచయిత కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థులను ప్రోత్సహించి వారి ఉన్నతికి ఈశ్వర ప్రసాద్ కృషి చేసిన విధానాన్ని వివరించారు. ఈశ్వర ప్రసాద్ కుమారుడు శ్రీనివాస్ ప్రసాద్, యూనియన్ బ్యాంకు విశ్రాంత ఉద్యోగి పిచ్చయ్య, శేషగిరి, పోలయ్య, భక్తవత్సలం, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

నైతికతే నిజమైన స్వేచ్ఛ

బేస్తవారిపేట: స్థానిక ఇస్లాంపేట చిన్న మసీదు ప్రాంగణంలో నైతికతే నిజమైన స్వేచ్ఛ కార్యక్రమాన్ని జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు నూర్జహాన్ మాట్లాడుతూ.. సమాజంలో నేడు మితిమీరిన స్వేచ్ఛ పేరుతో చోటుచేసుకున్న అనర్థాల వల్ల మహిళలపై చెడు ప్రభావం చూపుతోందన్నారు. మంచి ప్రవర్తనతో కూడిన స్వేచ్ఛ సమాజానికి మంచిదన్నారు. నైతిక ప్రమాణాలతో కూడిన స్వేచ్ఛను సాధించే ఉద్దేశంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. యువత మద్యపానం, డ్రగ్స్ వంటి దుర్వ్యసనాల బారిన పడుతున్నారని, అశ్లీల కంటెంట్‌ను అప్లోడ్ చేయడంలో మన ఏపీలోనే 10 వేలకు పైగా కేసులు నమోదవడం అనేది అత్యంత ఆందోళనకు గురిచేస్తోందన్నారు. కార్యక్రమంలో జెఐహెచ్ కార్యకర్తలు హబీబా, సబీహా, మున్ని, దిల్షాద్, అయేషా, బషీర్, షమా, జీఐఓ కార్యకర్తలు రేష్మ, షాహిన్ పాల్గొన్నారు.

రోడ్డుపై గుంత పూడ్చిన యువకులు

కురిచేడు: మండలంలోని వెంగాయపాలెం వద్ద ఆర్ అండ్‌బీ రోడ్డుపై ఏర్పడ్డ గుంత వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఆ శాఖ అధికారులు గుంతను పూడ్చక పోవటంతో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీనిని గమనించిన యువకులు పాత ఇనుము వ్యాపారం చేసే మస్తాన్, మోటార్ బైక్ కన్సల్టెన్సీ అధినేత దర్గారెడ్డి, మెకానిక్ హుస్సేన్ మరి కొందరు కలిసి ఆ గుంతను తమ సొంత ఖర్చులతో కంకర, మట్టి తెచ్చి పూడ్చారు. ఆ దారిన వెళ్లే వాహనదారులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కోటసత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న అల్లూరి పోలేరమ్మ తల్లి



ప్రత్యేక అలంకరణలో కోటసత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల సమీపంలోని కోటసత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లెలో పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటసత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని, సత్యమణికంఠేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించారు.

అల్లూరి పోలేరమ్మకు విశేష పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు అమ్మవారి మూలవిగ్రహ మూర్తికి అభిషేకాలు, కుంకుమార్చన చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఆవరణలోని పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ఈవో, ఆలయ చైర్మన్, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

హలో మాల.. చలో ఒంగోలుకు తరలిన మాలలు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల సంఘాల నాయకులు

చీమకుర్తి: ఒంగోలులో ఆదివారం నిర్వహించిన హలో మాల.. చలో ఒంగోలు కార్యక్రమానికి చీమకుర్తి మండలం నుంచి మాలమహానాడు, మాల ఉద్యోగుల సంఘం, దళిత మహాసభల నాయకులతో పాటు పలు మాల సంఘాలకు చెందిన నాయకులు తరలివెళ్లారు. తొలుత చీమకుర్తిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘ మండల కన్వీనర్ బండ్ల డేవిడ్, దాసరి హనుమంతరావు, పిల్లి కోటేశ్వరరావు, వేమా బాలకోటేశ్వరరావు, మట్టిగుంట రామాంజులు, స్థానికులు పాల్గొన్నారు.

అధ్వానంగా వాగుమడుగు-గనివానిపాడు రోడ్డు




గనివానిపాడు రోడ్డు దుస్థితి ఇదీ..

కొనకనమిట్ల: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు రహదారులు కోతకు గురై రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. వాగుమడుగు నుంచి గనివానిపాడు వెళ్లే తారు రోడ్డు దెబ్బతిని కంకర పైకి తేలడంతోపాటు అడుగడుగునా గుంతలు ఏర్పడటంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా రహదారి మధ్యలో ఉన్న చప్టాల వద్ద ఇరువైపుల రోడ్డు కోతకు గురైంది. అలాగే గనివానిపాడు నుంచి కలవలపల్లి వెళ్లే మట్టి రోడ్డు కోతకు గురైంది. రహదారులను బాగు చేయాలని గనివానిపాడు సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, స్థానికులు విజ్ఞప్తి చేశారు.

మానవత సంస్థకు బీవీ రెడ్డి రూ.90 వేల విరాళం



బీవీరెడ్డిని సన్మానిస్తున్న భాస్కర్ తదితరులు

పొదిలి: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు బాదం వెంకటేశ్వరరెడ్డి(బీవీ రెడ్డి) మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.90 వేల విరాళం అందించారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లకు చెక్కు అందజేశారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు చేదోడుగా తన వంతు సాయం అందిస్తున్నట్లు బీవీ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా బీవీ రెడ్డిని సంస్థ డైరెక్టర్లు, సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు, సభ్యులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, మువ్వల పార్థసారథి, గునుపూడి భాస్కర్, శ్రావణి వెంకటేశ్వర్లు, నూర్జహాన్‌బేగం, సామంతపూడి నాగేశ్వరరావు, యక్కలి శేషగిరిరావు, జీసీ సుబ్బారావు, కాటూరి వెంకట నారాయణబాబు, సోమిశెట్టి శ్రీదేవి, వరికూటి శిరీష, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

ఒంగోలు డివిజన్

90102 24456 90103 57744
90102 02762

Office mail : sakshiongads@gmail.com